ఐసెట్ ఫలితాల్లో అమ్మాయిల హవా

- 91.92శాతం విద్యార్థులు క్వాలిఫై
- టాపర్లుగా మునీబుల్లా హుస్సేన్, భరత్, లాస్య
- ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): ఐసెట్ ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. మొత్తం 71,647 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో పురుషులు 33,928 మంది కాగా, అమ్మాయిలు 37,718 మంది ఉన్నారు. ఒక ట్రాన్స్‌జెండర్ కూడా అర్హత సాధించారు. మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ), మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 5, 6న ఐసెట్ నిర్వహించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఐసెట్ ఫలితాలను హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కాకతీయ వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ వాకాటి కరుణ విడుదల చేశారు. ఐసెట్‌కు 86,156 దరఖాస్తులు రాగా, 77,942 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని తెలిపారు. మొత్తం 71,647 (91.92 శాతం) మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్టు వెల్లడించారు. నిరుడుతో పోల్చితే ఐసెట్‌కు 11 వేల మంది అదనంగా హాజరైనట్టు తెలిపారు. రాష్ట్రంలో 272 ఎంబీఏ కాలేజీల్లో 35,949 సీట్లు, 64 ఎంసీఏ కాలేజీల్లో 6,990 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్‌లు వీ వెంకటరమణ, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఐసెట్ కన్వీనర్ ఎస్ నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ఐసెట్ అర్హులైన వారి వివరాలిలా

	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
దరఖాస్తుదారులు	41,190	44,965	1	86,156
హాజరైనవారు	36,806	41,135	1	77,942
అర్హులైనవారు	33,928	37,718	1	71,647
అర్హత శాతం	92.18	91.69	100	91.92

టాపర్లువీరే..

పేరు	ర్యాంకు	ప్రాంతం
సయ్యద్ మునీబుల్లా హుస్సేన్	1	హైదరాబాద్
జల్లా భరత్	2	రంగారెడ్డి
కందాల లాస్య	3	రంగారెడ్డి
పాలగుళ్ళ రిషికారెడ్డి	4	నిజామాబాద్
కొట్నాన శివకుమార్	5	విజయవాడ (ఏపీ)
బీ అక్షిత్	6	మల్కాజిగిరి
బొమ్మన రాణి	7	విజయనగరం (ఏపీ)
గంగా షిండే	8	హైదరాబాద్
ఎన్ అరుణ సింగ్	9	రంగారెడ్డి
రవణి బుద్ధారపు	10	ఖమ్మం

గ్రూప్-2 దరఖాస్తుల్లో 'ఎడిట్ ఆప్షన్'

- ఈ నెల 16 నుంచి 20 వరకు గడువు

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఆగస్టు 7, 8న నిర్వహించనున్న గ్రూప్-2 పోస్టుల రాత పరీక్షల కోసం ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు 'ఎడిట్ ఆప్షన్' అవకాశం కల్పించామని శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు. పేర్లు, జెండర్, పుట్టిన తేదీ, కమ్యూనిటీ, నాన్-క్రిమీలేయర్ స్టేటస్, పీడబ్ల్యూడీ క్యాటగిరీ, డిసేబులిటీ పర్సంటేజ్, స్క్రైబ్/కంపెన్‌సేటరీ టైమ్, లోకల్ స్టేటస్, స్పోర్ట్స్ వంటి వివరాల్లో సవరణలు చేయాలనుకున్న అభ్యర్థులు ఎడిట్ ఆప్షన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఎడిట్ ఆప్షన్ కోసం ఈ నెల 16 నుంచి 20వరకు గడువు విధిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎడిట్ ఆప్షన్ ఇచ్చిన తర్వాత.. దానిని పీడీఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, మరోసారి జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

జేఈఈలో ర్యాంక్ వచ్చినా ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): ఖమ్మం జిల్లా విద్యార్థి భూక్యా లోహిత్‌ను అదృష్టం వెక్కిరించింది. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ పరీక్షలో ర్యాంకు సాధించిన లోహిత్.. ఇంటర్‌లో ఫెయిల్ అయ్యాడు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించాడు. ఇటీవల ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాశానని, ఆ సర్టిఫికెట్‌ను సమర్పించేందుకు గడువు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షల ఫలితాలు వచ్చాక ఆ సర్టిఫికెట్‌ను సమర్పించేందుకు అనుమతి ఇవ్వాలని ఈ నెల 7న సంబంధిత అధికారులను కోరినప్పటికీ ఫలితం లేకపోయిందని లోహిత్ తరపు న్యాయవాది తెలిపారు. దీనిపై జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి స్పందిస్తూ.. పిటిషనర్ వినతిపై ఏ నిర్ణయం తీసుకున్నదీ చెప్పాలని కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేశారు.

ఫిట్‌నెస్ లేని 39 స్కూల్ బస్సులు సీజ్

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా స్కూల్, కాలేజీల బస్సుల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీని ఆర్టీఏ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఫిట్‌నెస్ లేని 39 స్కూల్ బస్సులను సీజ్ చేసి, జరిమానా విధించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఫిట్‌నెస్ లేని, పన్ను చెల్లించని 34 బస్సులు, జగిత్యాల జిల్లాలో మూడు బస్సులు, యాదాద్రి జిల్లాలో రెండు బస్సులను సీజ్ చేసి జరిమానా విధించారు.

ADVERTISEMENT

1. HQ 1 EME Centre, Secunderabad invites applications for the post of co-drivers and attendants for school buses.
2. Requirement of vacancy of co-drivers and attendants are as under :-
   (a) Co-drivers/Attendants - 12 (Twelve) for male candidates only
   (b) Attendants - 05 (Five) for Female candidates only
   (c) Clerk - 01 (One)
3. **Educational Qualification** : For Co-drivers and attendants minimum 10th pass and sound knowledge of Hindi. For selection of clerk, education qualification should be degree in any stream and sound knowledge of Hindi & English and any clerical experience will be desirable.
4. **Age :** Fresh candidates - below 40 years. Experienced candidates - below 50 years (including ESM, any experience of handling school students will be desirable).
5. Application forms are available at HRM Node Office, 1 EME Centre upto 25 Jun 2024.
6. Last date of submission of documents is **30 Jun 2024** at 1200 housrs.

Office-in-Charge
HRM Node, HQ 1 EME Centre, PO : JJ Nagar, Bolarum,
Secunderabad, Telangana - 500087

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610/24/25

BGRR/PvtSale/2024-25 NOTICE FOR PRIVATE SALE OF GOLD 14/06/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularised so far in spite of repeated notices, will be put for Private Sale, in the respective Branches on any date after 28.06.2024 as shown below

Br. Kompally: 1-115/BK-01,02, Kavi commercial complex, Bank Street, Bollarum Road, KomPally, Medchal, Malkajgiri, Telangana-500014:- 23706400003161,23706400003361,23706400004631,23706400003294, 23706400004797,23706400003203,23706400003427,23706400001256,23706400003500,23706400005315, 23706400003260,23706400003542,23706400001413,23706400003831,23706400003336,23706400003898, 23706400001421,23706400004823.
Br. Hyderabad / Punjagutta : 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana- 500 082 :- 14736000009717.

Bangalore 14-06-2024 Senior Vice President & Zonal Head

మహా వృక్షానికి పునరుజ్జీవం

వనపర్తి జిల్లా పెబ్బేరు సమీపంలోని ఆలయం వద్ద జేసీబీ సాయంతో తొలగించిన రావి చెట్టు.. పెబ్బేరులో రాఘవేంద్ర దవాఖాన వద్ద తిరిగి నాటించిన చెట్టు

- మరోచోట నాటి ప్రాణం పోసిన ఓ వైద్యుడు

పెబ్బేరు, జూన్ 14 : ఎన్నో ఏండ్ల నాటి మహా వృక్షం నేలపాలు కాకుండా పునరుజ్జీవింపజేసిన ఘటన శుక్రవారం వనపర్తి జిల్లాలో చోటుచేసుకున్నది. పెబ్బేరు పట్టణం నుంచి వనపర్తికి వెళ్లే రోడ్డులో ఉన్న మిట్ట ఆంజనేయస్వామి ఆలయం వద్ద సుమారు వంద ఏండ్ల నాటి రావి చెట్టు కింద అక్కడికొచ్చే భక్తులు సేద తీరేవారు. అయితే ప్రస్తుతం అక్కడ నిర్మాణాలు చేపట్టడంతో అడ్డుగా ఉన్న చెట్టును తొలగించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఓ ప్రైవేటు దవాఖాన యజమాని డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి చలించిపోయాడు. కొమ్మలు తెగిన ఆ వృక్షాన్ని జేసీబీ సాయంతో బయటకు తీసి టిప్పర్‌లో దాదాపు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న దవాఖాన వద్దకు తరలించారు. అక్కడ జేసీబీ సాయంతో తిరిగి నాటించారు. చెట్టుకు పునరుజ్జీవం చేసి ప్రకృతిపై తనకున్న ప్రేమను చాటుకున్నారు డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి.

కొత్త వీసీలెప్పుడొచ్చేనో..!

- ఈ నెలాఖరు దాకా కష్టమే
- నేటితో ముగియనున్న ఇన్‌చార్జి వీసీల పదవీకాలం
- ఇంకా మొదలుకాని సెర్చ్ కమిటీ సమావేశాలు

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : 'ప్రస్తుతం వైస్‌చాన్స్‌లర్లు వైదొలిగే లోపు కొత్త వీసీలను నియమించాలి. ఏ మాత్రం జాప్యం కావొద్దు' ఇవి సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు. కానీ వీసీల పదవీకాలం ముగిసినా కొత్త వీసీలను నియమించలేదు. ఆఖరుకు సీనియర్ ఐఏఎస్‌ల అధికారులను ఇన్‌చార్జి వీసీలుగా నియమించారు. ఈ నెల 15లోపు లేదా కొత్త వీసీలు నియమితులయ్యే వరకు వీరు వీసీలుగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శనివారం ఈ గడువు సైతం పూర్తికానున్నది. ఈ నేపథ్యంలో కొత్త వీసీలొచ్చేనా..? అంటే దాదాపు అసాధ్యమనే చెప్పవచ్చు. ఇన్‌చార్జి వీసీల పదవీ కాలం శనివారం ముగియనుండగా ప్రభుత్వం ఏం చేస్తుందన్నది సందేహంగా మిగిలింది. రాష్ట్రంలోని 10 వర్సిటీల వీసీల పదవీకాలం మే 21న ముగిసింది. వీసీల పదవీకాలం ముగియడానికి ముందే కొత్త వీసీలను నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కానీ ఆచరణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

సెర్చ్ కమిటీ సమావేశాలెప్పుడో..

వాస్తవానికి, కొత్త వీసీల నియామకానికి ప్రభుత్వం జనవరిలో నోటిఫికేషన్ జారీచేసి, దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే వీసీలను ఎంపికచేసే సెర్చ్ కమిటీల ఏర్పాటులో తీవ్ర జాప్యమైంది. ఎట్టకేలకు ఎన్నికల సంఘం అనుమతితో మే 15న సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసూ ప్రభుత్వం జీవోలను జారీచేసింది. సెర్చ్ కమిటీలు ఏర్పాటైన మూడు నాలుగు రోజుల్లోనే సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వవర్గాలు ప్రకటించాయి. కానీ నెల రోజులు దాటినా సెర్చ్ కమిటీ సమావేశాలకు ముహూర్తం కుదరడంలేదు. సెర్చ్ కమిటీల్లో సీఎస్ శాంతి కుమారి ప్రభుత్వ నామినీగా ఉన్నారు. కానీ సెర్చ్ కమిటీ సమావేశాలను ఎప్పుడు నిర్వహిస్తారో ఇంత వరకు ఖరారుచేయలేదు. సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తేనే ప్రక్రియ ముందుకు సాగుతుంది. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి వీసీల పదవీకాలాన్ని ఈ నెలాఖరు వరకు పొడిగిస్తారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

మందుపాతరకు గాయపడి కాలు కోల్పోయిన సునీత

మందుపాతర ఘటన.. మహిళ కాలు తొలగింపు

- ములుగు జిల్లాలో దారుణం

ములుగు, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలోని సరిహద్దు ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతరను తొక్కడంతో గురువారం ఓ మహిళ తీవ్రంగా గాయపడగా శుక్రవారం వైద్యులు ఆమె కాలు తొలగించారు. వెంకటాపురం (నూగూరు) మండలం చొక్కాల గ్రామానికి చెందిన వందమందికిపైగా గ్రామస్థులు కలిసి డోలీ సమీపంలోని బెడం మల్లన్న దేవుడిని దర్శించుకునేందుకు వెళ్లారు. ఈ క్రమంలో కర్రిగుట్టల సమీపంలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబును సునీత తొక్కడంతో అది పేలి తీవ్ర గాయాలపాలైంది. భద్రాచలం దవాఖాన వైద్యులు శుక్రవారం సునీత ఎడమ కాలును తొలగించారు. కాగా ఈనెల 3న వాజేడు మండలం కొంగాల అటవీ ప్రాం తంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతరకు యేసు అనే వ్యక్తి మృతి చెందగా, ఈ నెల 5న వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెలిమెల సమీపంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతరలను పోలీసులు నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

బీ థర్మల్ విద్యుత్తు అధికారుల బదిలీలకు బ్రేక్

జ్యోతినగర్(రామగుండం), జూన్ 14 : రామగుండంలోని 62.5 మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో పనిచేస్తున్న 48 మంది ఇంజినీర్లు, ఏఈలు, ఇతర ఉన్నతాధికారులను నల్లగొండ జిల్లా దామెరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు డిప్యుటేషన్‌పై గురువారం జెన్‌కో సీఎండీ జారీ చేసిన బదిలీ ఉత్తర్వులకు బ్రేక్ పడింది. బదిలీ ఉత్తర్వులను పెండింగ్‌లో పెడుతున్నట్టు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధా నుంచి చీఫ్ జనరల్ మేనేజర్ (ఏడీఎం) టీ రాజేంద్రప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు బదిలీ ఆదేశాలు నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే, ఉద్యోగుల సీనియారిటీ, వారి వివరాలు, వైటీపీఎస్‌లో పనిచేయడానికి సిద్ధంగా ఉన్న ఉద్యోగుల పేర్లను ఈ నెల 18లోగా అందించాలని బీ థర్మల్ విద్యుత్ కేంద్రం సూపరింటెండెంట్‌కు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముందుగా విడుదల చేసిన బదిలీ ఉత్తర్వుల్లో ఇక్కడి నుంచి వీరిని వెంటనే రిలీవ్ చేయాలని బీ థర్మల్ ఎస్ఈకి, వైటీపీసీ చీఫ్ ఇంజినీరింగ్‌కు రిపోర్టు చేయాలని ఇంజినీర్లకు ఆదేశాలు రావడం తిరిగి బ్రేక్ పడటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. 50 ఏండ్లు దాటిన బీ థర్మల్ విద్యుత్తు కేంద్రం తరుచూ విద్యుదుత్పత్తికి అంతరాయం ఏర్పడటం, నష్టాల్లో కొనసాగడం, అధిక కాలుష్యం వెలువడటం, ప్లాంటులో గత 15 రోజులుగా విద్యుదుత్పత్తి నిలిచిపోయిన నేపథ్యంలో ప్లాంటును మూసివేసే ప్రక్రియలో భాగంగానే బదిలీ ఉత్తర్వులు జారీ జరిగినట్టు తెలిసింది.

లారీ బోల్తా.. కానిస్టేబుల్, సీఆర్‌టీ మృతి

గూడూరు, జూన్ 14: కర్రల లోడ్‌తో అతి వేగంగా వస్తున్న లారీ మలుపు వద్ద అదుపుతప్పి విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఇద్దరిపై బోల్తాపడటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. గూడూరు మండలం కొంగరగిద్దకు చెందిన పాపారావు (34) గూడూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్‌గా, పాతమచ్చర్లకు చెందిన చుంచ దేవేందర్ (38) ములుగు జిల్లాలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సీఆర్‌టీ)గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉదయం 6.30 గంటల ప్రాంతంలో విధులకు వెళ్లేందుకు గూడూరు బస్టాండ్ బయట నిల్చున్నారు. ఇదే సమయంలో మహబూబాబాద్ నుంచి నర్సంపేట వైపు జామాయిల్ కర్రల లోడ్‌తో వెళ్తున్న లారీ జాతీయ రహదారి మలుపు వద్ద అతివేగంగా తిరగడంతో అదుపుతప్పి వారిపై బోల్తా పడింది. దీంతో పాపారావు, దేవేందర్ అక్కడికక్కడే మృతి చెందగా, అక్కడే చిరువ్యాపారం చేసుకుంటున్న పొడిశెట్టి సురేశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మీనం @ 20 కిలోలు

వనపర్తి జిల్లా పెబ్బేరు శివారులోని మహభూపాల్ చెరువులో శుక్రవారం వలకు భారీ చేప చిక్కడంతో మత్స్యకారుడు సంబురపడ్డాడు. సుమారు 20 కిలోల బరువు ఉన్న వాలుగ రకం చేప దొరికింది. మూడు అడుగుల పొడవున్న ఈ చేపను రూ.3 వేలకు విక్రయించాడు. - పెబ్బేరు

ICFRE - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ
(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ & ఎడ్యుకేషన్)
(పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం క్రింద పని చేస్తున్న ఒక స్వయం ప్రతిపత్తి గల సంస్థ)
దూలపల్లి, కొంపల్లి S.O., హైదరాబాద్-500 100, ఫోన్: 040-66309500, ఫ్యాక్స్: 040 - 66309521, ఇ-మెయిల్:director_ifb@icfre.org, వెబ్‌సైట్: http://ifb.icfre.gov.in

No.1-241/IFB/AICRP-JRF/JPF/PA/FA/2023-24/530 తేది: 14 జూన్, 2024

వాక్-ఇన్-ఇంటర్వ్యూ

ICFRE - ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడైవర్సిటీ (IFB), దూలపల్లి, కొంపల్లి (S.O), హైదరాబాద్-500 100లో దిగువ రీసెర్చ్ ప్రాజెక్ట్‌లో పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన మరియు ప్రాజెక్ట్ కాలవ్యవధితో కో-టెర్మినస్ లేదా ICFRE ప్రమాణాల ప్రకారం అర్హత కాలవ్యవధి పూర్తయ్యేంతవరకు జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో (JPF) పొజిషన్స్ కొరకు 28 జూన్, 2024న ఉ|| 10.00 గం. నుండి మ|| 12.00 గం. వరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. ప్రకటన వివరాలు IFB వెబ్‌సైట్ (http://ifb.icfre.org) లో లభిస్తాయి. ఆసక్తిగల మరియు అర్హతగల అభ్యర్థులు దిగువ పొజిషన్స్ కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూకి హాజరు కావలసిందిగా కోరబడుతున్నారు:
వాక్-ఇన్-ఇంటర్వ్యూ షెడ్యూల్ దిగువ వివరించబడినది:-

క్ర. సం.	పొజిషన్ పేరు	పోస్టుల సంఖ్య	ఇంటర్వ్యూ తేది
1.	జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో (JPF)	01	28.06.2024

సం/- డైరెక్టర్

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73935707	మహ్మద్ అహ్మద్ ఉద్దీన్	16-01-23	84800	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
2	74632149	రాజేష్ నూతలపాటి	25-10-23	84000	0045-చందా నగర్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
3	74027906	సంజయ్ వెంకట్రావు మనే	01-03-23	38000	0045-చందా నగర్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
4	74000761	మహ్మద్ అఫ్రోజ్	16-02-23	102000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
5	73591443	శ్రీనివాస్ డి	29-06-22	69971	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
6	74096193	కొప్పుల సాయి కృష్ణ	03-04-23	67000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
7	74304513	మాల్తుమ్కర్ సంతోష్	21-06-23	402000	0318-చార్మినార్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
8	74741232	సింగీతం సాయి కుమార్	08-12-23	33000	0365-మెహదీపట్నం-హైదరాబాద్	24-06-2024 3.30 PM
9	74235699	వేంకటేశ్వర్లు నాయిని	29-05-23	335000	0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్	24-06-2024 3.30 PM
10	74258536	వేంకటేశ్వర్లు నాయిని	05-06-23	175000	0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్	24-06-2024 3.30 PM
11	73375635	నాగదాసరి రాజు	06-01-22	100400	0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్	24-06-2024 3.30 PM
12	74679159	మనోజ్‌కుమార్ సంఖలా	14-11-23	50500	0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్	24-06-2024 3.30 PM
13	74861980	ఇర్ఫాన్ ఖాన్	24-01-24	56000	0642-SR నగర్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
14	74209093	ర్యాలి మధుసూధన్	20-05-23	53000	0696-పేట్‌బషీరాబాద్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
15	74060591	లవంగ పూర్ణ శ్రీనివాస్	16-03-23	69800	0982-నిజామాబాద్	24-06-2024 3.30 PM
16	74395412	పూర్ణ చంద్రరావు దాసరి	24-07-23	70200	1021-మియాపూర్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
17	74130240	దివ్య విఠార్	19-04-23	97000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
18	72959216	పిర్ల బాలశ్రీనివాస్	10-03-21	62000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
19	73540165	జోగి రాధాకృష్ణ	25-05-22	57400	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
20	74526871	SK ఖైరునిస్సా	12-09-23	91000	1043-వనస్థలిపురం-ఎల్ బి నగర్ - హైదరాబాద్	24-06-2024 3.30 PM
21	74711504	చింతచెట్లు ప్రశాంత్ కుమార్	28-11-23	63500	1228-పంజాగుట్ట-హైదరాబాద్	24-06-2024 3.30 PM
22	74282806	మరాటి స్టీవెన్‌సన్ అమీత్‌కుమార్	13-06-23	31000	1293-ఈస్ట్ మారేడుపల్లి -హైదరాబాద్	24-06-2024 3.30 PM
23	74044654	జి ఎస్ ముకుంతన్	09-03-23	176000	1378-బోయినపల్లి -హైదరాబాద్	26-06-2024 3.30 PM
24	74086235	జి ఎస్ ముకుంతన్	28-03-23	80000	1378-బోయినపల్లి -హైదరాబాద్	26-06-2024 3.30 PM
25	73786036	వేంకట సీతారామాంజనేయులు వట్టెం	03-11-22	2250000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-06-2024 3.30 PM
26	74388219	తునికి చైతన్య కుమార్	20-07-23	175300	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-06-2024 3.30 PM
27	74726141	మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్	04-12-23	700000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
28	73492660	మహమ్మద్ సామి ఉద్దీన్	21-04-22	45000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
29	50200030485672	మేకా వెంకట రత్నం	04-07-22	4421687	1629 - షేక్‌పేట్ - హైదరాబాద్	24-06-2024 3.30 PM
30	74042563	గొడిసెల లింగం	08-03-23	127000	1634-సిద్దిపేట	24-06-2024 3.30 PM
31	74214294	నట్టి సంగీత	22-05-23	157000	1640-మేడ్చల్ - హైదరాబాద్	25-06-2024 3.30 PM
32	73675137	గౌర్ల పద్మ	24-08-22	358000	1990-హయత్‌నగర్-హైదరాబాద్	26-06-2024 3.30 PM
33	74638340	గౌర్ల పద్మ	27-10-23	100200	1990-హయత్‌నగర్-హైదరాబాద్	26-06-2024 3.30 PM
34	74284971	మహమ్మద్ ముజఫర్ అలీ	14-06-23	490000	1998-విజయ్ నగర్ కాలనీ-హైదరాబాద్	24-06-2024 3.30 PM
35	74824413	మహమ్మద్ గజన్ఫర్ అలీ	09-01-24	423000	1998-విజయ్ నగర్ కాలనీ-హైదరాబాద్	24-06-2024 3.30 PM
36	74394502	మహమ్మద్ ముజఫర్ అలీ	24-07-23	165000	1998-విజయ్ నగర్ కాలనీ-హైదరాబాద్	24-06-2024 3.30 PM
37	75061048	షేక్ షమీమ్ పాషా	02-03-24	323000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	26-06-2024 3.30 PM
38	74051555	రవివర్మ గద్దల	13-03-23	80000	2237-జమ్మికుంట	25-06-2024 3.30 PM
39	74873711	కోతా సాయిసంతోష్ రెడ్డి	31-01-24	62000	2398-సనత్ నగర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
40	73752015	బుడగం పవన్ కుమార్	12-10-22	31300	2641-పాలవంచ	24-06-2024 3.30 PM
41	74868413	ముస్తాకిమ్ ఆలోమ్	29-01-24	90000	3947-జయభేరి ఎన్‌క్లేవ్ - హైదరాబాద్	25-06-2024 3.30 PM
42	74226454	భుక్య ఇందిర	25-05-23	1080000	4154-నాగోల్ రోడ్ LB నగర్ - హైదరాబాద్	27-06-2024 3.30 PM
43	73749158	మహమ్మద్ సుల్తాన్	10-10-22	247000	4154-నాగోల్ రోడ్ LB నగర్ - హైదరాబాద్	27-06-2024 3.30 PM
44	74626627	గొల్ల మధన్ మోహన్	20-10-23	20000	4154-నాగోల్ రోడ్ LB నగర్ - హైదరాబాద్	27-06-2024 3.30 PM
45	73357166	మహమ్మద్ హైదర్	22-12-21	160000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	26-06-2024 3.30 PM
46	73724904	గంగా శోభారాణి	23-09-22	62000	4291-తార్నాక-హైదరాబాద్	26-06-2024 3.30 PM
47	73501418	రుట్టాల శ్రీలత	28-04-22	199000	4298-చంపాపేట్-హైదరాబాద్	24-06-2024 3.30 PM
48	73835849	షేక్ హరూన్ రాషెడ్	28-11-22	215000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	25-06-2024 3.30 PM
49	74442946	టంకాల జమున	09-08-23	71000	4343-కొంపల్లి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
50	74200309	తలతి పద్మరాజు	17-05-23	57000	4343-కొంపల్లి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
51	74086564	బుక్యా కిరణ్ కుమార్	28-03-23	91000	4480-ఘట్కేసర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
52	74114643	సాగరిక మొహంతి	12-04-23	170000	4898-బాచుపల్లి-హైదరాబాద్	25-06-2024 3.30 PM
53	74492857	పట్లోళ్ల సముద్రరెడ్డి	30-08-23	207000	4921-బైపాస్ RD, సంగారెడ్డి	24-06-2024 3.30 PM
54	74574401	విజేందర్ లావూరి -(నామినీ జోష్న)	30-09-23	142000	5027-మిర్యాలగూడ 2	25-06-2024 3.30 PM
55	74039487	మేకలా రాణి	06-03-23	25100	5621-మోత్కూర్	24-06-2024 3.30 PM
56	73991846	రామోజు వరుణ్ చారి	13-02-23	105000	5951-బాలాపూర్-హైదరాబాద్	25-06-2024 3.30 PM
57	74795312	ఆకుల నరేష్	29-12-23	69900	6328-ఆదిలాబాద్ 2	25-06-2024 3.30 PM
58	74112239	మాలతీ బెన్ పటేల్	11-04-23	630000	6811-ఉప్పర్‌పల్లి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
59	74527585	సయ్యద్ మొహియుద్దీన్	12-09-23	200800	6811-ఉప్పర్‌పల్లి-హైదరాబాద్	24-06-2024 3.30 PM
60	74352074	మహమ్మద్ కైఫ్	07-07-23	93400	9182-ఖైరతాబాద్ - హైదరాబాద్	25-06-2024 3.30 PM
61	74089406	నేరేళ్ల ప్రవీణ్	29-03-23	60000	9185-భూపాలపల్లె	26-06-2024 3.30 PM
62	74459227	షేక్ పెడా సలీంబాబు	16-08-23	32000	9383-నానక్‌రామ్ గూడ-హైదరాబాద్	26-06-2024 3.30 PM
63	74039191	వీరేన్ ముగ్గల్లా డేనియల్	08-03-23	111000	9663-యాప్రాల్-హైదరాబాద్	26-06-2024 3.30 PM
64	74713393	మజీద్బాబా మొహమ్మద్	29-11-23	198000	9664-దేవరకొండ రోడ్, నల్గొండ	26-06-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్ల రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 15-06-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్